పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబర్ 16, 2019.

జిల్లాలో వై.యస్.ఆర్. రైతు భరోసా పథకానికి నిబంధనల ప్రకారం అర్హులు కాని భూ యజమానులు వారి భూములను కౌలు రైతులు సాగు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

బుధవారం సచివాలయం నుండి ప్రభుత్వ సలహాదారులు అజయ్ కల్లం, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్యలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జేసి జి.లక్ష్మీశ, కలక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ సాగు చేయని భూ యజమానులు అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో ఇప్పటికే 57,120 మందికి పంట సాగు ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి వారిని మరింతగా ప్రోత్సహించి, ఎక్కువ సంఖ్యలో కౌలు రైతులకు వై.యస్.ఆర్.రైతు భరోసా పథకం పొందే విధంగా రెవెన్యూ వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని కలక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రజా సాధికార సర్వేకు ఆధార్ అనుసంధానం కాని 68 వేల రైతు ఖాతాలను అనుసంధానించే విధంగా క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియను 15 నుండి 20 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ మండలాల్లో రెండేసి ట్యాబ్ లతో రోజుకు 4 గ్రామాలలో రైతులకు సంబంధించిన ఆధార్ నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ట్యాబ్ ల సంఖ్య పెరిగితే డేటా సేకరణ త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని కలక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాల కొండయ్యకు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.ఎస్.వి.ప్రసాద్, వ్యవసాయ శాఖ డిప్యూటీడైరెక్టర్ పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )